క్లుప్తంగా

పగిలిన తాగునీటి పైపు



తాగునీటి పైపులైను పగిలిపోవడంతో రోడ్డు పైకి వస్తున్న నీరు

లింగాల : మండలంలోని ఎగువపల్లె గ్రామ సమీపంలో తారురోడ్డుపై పార్నపల్లి తాగునీరు అందించే పైపులైను పగిలిపోయింది. దీంతో రోడ్డు పూర్తిగా దెబ్బతింటోందని గ్రామస్తులు తెలిపారు. పార్నపల్లి సీబీఆర్‌ వద్ద నుంచి వేముల మండలానికి వెళ్లే ఈ పైపులైను పగిలిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి పైపులైనుకు మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉచిత సమ్మర్‌ కోచింగ్‌

కమలాపురం : స్థానిక సీఎస్‌ఎస్‌ఆర్‌ అండ్‌ ఎస్‌ఆర్‌ఆర్‌ఎం డిగ్రీ, పీజీ కళాశాలలో ఈనెల 25 నుంచి ఉచిత సమ్మర్‌ కోచింగ్‌ క్యాంప్‌ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్‌ రాజగోపాల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోచింగ్‌ క్యాంప్‌లో స్పోకెన్‌ ఇంగ్లీష్‌, మైక్రోసాఫ్ట్‌ ఆఫీస్‌, మ్యాథమెటిక్స్‌, ఆప్టిట్యూడ్‌ అండ్‌ లాజికల్‌ రీజనింగ్‌,అడోబ్‌, ఫొటోషాప్‌ తదితర కోర్సులలో శిక్షణ నిస్తామన్నారు. అలాగే కోచింగ్‌ అనంతరం ఉచితం సర్టిఫికెట్స్‌ అందజేస్తామన్నారు. ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరు తదితర ప్రాంతాల విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు 83748 35712 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

27న ఉచిత కంటి వైద్య శిబిరం

కమలాపురం : స్థానిక స్వామి వివేకానంద హైస్కూల్‌లో ఈనెల 27న బ్యాక్‌వర్డ్‌ కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌ సొసైటీ, మదర్‌ థెరిసా సేవా సమితి చారిటబుల్‌ ట్రస్ట్‌ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ కంటి వైద్య నిపుణులు గురుమూర్తి, గురు అభిలాష్‌లు వైద్య శిబిరానికి వచ్చే రోగులను పరీక్షించి ఉచితంగా మందులు, కంటి అద్దాలు పంపిణీ చేస్తారన్నారు. కంటి పరీక్షలు చేయించుకోదలచిన వారు 90520 97215 నెంబర్‌కు ఫోన్‌ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే ఈ శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

చేతిరాత మార్పుకై శిక్షణ



శిక్షణలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

పులివెందుల రూరల్‌ : మండలంలోని నల్లపురెడ్డిపల్లె జిల్లాపరిషత్‌ ఉన్నత పాఠశాలలో వారం రోజులుగా పాఠశాలలోని విద్యార్థులకు ఆల్‌ ఇండియా హ్యాండ్‌రైటింగ్‌ అసోసియేషన్‌ ప్రెసిడెంట్‌ మల్లేశ్వర్‌రెడ్డి శిక్షణ ఇచ్చినట్లు పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణమ్మ తెలిపారు. విద్యార్థులకు ఇంగ్లీషు, తెలుగు, హిందీ అంశాలలో చేతిరాతను మెరుగుపరిచేందుకు విద్యార్థులకు మెలకువలు తెలిపి వారితో ప్రాక్టీస్‌ చేయించారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తలరాతను నేరుగా మార్చలేమేమో కానీ చేతిరాతను కొద్దిగా ప్రయత్నించి మార్చవచ్చన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, రామాంజనేయులు, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్‌ 93వ వర్ధంతి వేడుకలు

వేంపల్లె : బ్రిటీష్‌ పరాయి పాలన నుంచి భారతదేశంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్ల వయసులోనే తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన భగత్‌సింగ్‌ నేటి విద్యార్థి, యువజనులకు ఆదర్శప్రాయమని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్‌రెడ్డి, ఏఐవైఎఫ్‌ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తకాల్వ బ్రహ్మంలు తెలిపారు. భగత్‌సింగ్‌ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక శ్రీనివాస హైస్కూల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

సెలవు రోజుల్లో కరెంటు బిల్లులు చెల్లించవచ్చు

జమ్మలమడుగు : విద్యుత్‌ వినియోగదారులు ఆది, సోమ వారాలలో కూడా కరెంటు బిల్లులను చెల్లించవచ్చు అని ట్రాన్స్‌కో ఏఈ రాజబాబు తెలిపారు. సోమవారం హోలి రోజు బిల్లులు చెల్లించుకోవచ్చునన్నారు. పట్టణంలో మొండి బకాయిలు ఇచ్చిన గడువులో చెల్లించకపోతే విద్యుత్‌ సర్వీసును తొలగిస్తామని ఆయన హెచ్చరించారు.

నేడు హెరిటేజ్‌ వాక్‌

కడప కల్చరల్‌ : భారత జాతీయ కళా వారసత్వ సంస్కృతి పరిరక్షణ సంస్థ (ఇంటాక్‌) కడప చాప్టర్‌ ఆధ్వర్యంలో ఆదివారం హెరిటేజ్‌ వాక్‌ నిర్వహించనున్నట్లు సంస్థ జిల్లా కన్వీనర్‌ లయన్‌ కె.చిన్నపరెడ్డి తెలిపారు. ఉదయం 7 గంటలకు కడప నగర సమీపంలోని పాలకొండలవద్దగల నగర వనంలో వాక్‌ ప్రారంభమవుతుందని తెలిపారు.

సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయండి

చింతకొమ్మదిన్నె : రాష్ట్రంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన కడప నగర పరిధి 16వ డివిజన్‌లోని చంద్రప్రతాప్‌రెడ్డి కాలనీ, మామిళ్ళపల్లి, మామిళ్ళపల్లి దళితవాడ, పెద్ద ముసల్‌ రెడ్డిపల్లి, నాయనవారిపల్లి, బలిజపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల వద్దకే పాలనను అందిస్తూ, సంక్షేమ పథకాలతో పాటు అభివద్ధిని చేస్తూ దేశంలోనే రాష్ట్రాన్ని ఉన్నత స్థానంలో నిలిపారన్నారు. ప్రతి ఒక్కరికి వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ ప్రభుత్వంలో కుల, మతాలకు, పార్టీలకు, అతీతంగా మేలు జరిగిందని ప్రతి ఒక్కరూ ఫ్యాన్‌ గుర్తుపై ఓటు వేసి కడప ఎంపీ అభ్యర్థిగా వైఎస్‌ అవినాష్‌ రెడ్డిని, కమలాపురం నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. కార్యక్రమంలో డివిజన్‌ ఇంచార్జి నాగిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్‌ గూడా ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్‌ కళాయాదవ్‌, ఉపమండాల అధ్యక్షుడు



ప్రజల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి



ముద్దనూరు : ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

గజ్జల సుధాకర్‌రెడ్డి, ఏపీ ఈడిగ కార్పొరేషన్‌ డైరెక్టర్‌ కష్టయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, గృహ సారథులు, బూత్‌ కన్వీనర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నను మరో సారి ముఖ్యమంత్రిని చేసుకుందాం

ముద్దనూరు : వచ్చే ఎన్నికల్లో మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రజలను కోరారు. శనివారం మండలంలోని మాదన్నగారిపల్లె, కోనాపురం, కాండ్లోపల్లె, కొలవలి, సోంపల్లె గ్రామల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించి అనంతరం మాట్లాడారు. వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని రెండవసారి ఆయనకు అవకాశం ఇవ్వాలని ఆయన ఓటర్లను కోరారు. ప్రతి ఓటరు వచ్చే ఎన్నికల్లో ఎంపీగా వైఎస్‌ అవినాష్‌రెడ్డికి ఎమ్మెల్యేగా తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోటితో వడ్లను వలిచి తలంబ్రాలు తయారీ

వేంపల్లె : గోటితో వడ్లను వలిచి భద్రాచలం, ఒంటిమిట్ట శ్రీరాములవారి కల్యాణానికి తలంబ్రాలు తయారు చేసే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆవోపా మహిళా విభాగం అధ్యక్షురాలు ప్రవీణకిషోర్‌ తెలిపారు. శనివారం స్థానిక మెయిన్‌ బజార్‌లోని ఆంజనేయస్వామి గుడిలో మధ్యాహ్నం 3 గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వడ్లు వలపు-రాముని పిలుపు అనే నినాదంతో తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ గ్రామానికి చెందిన శ్రీకృష్ణ చైతన్య సంఘం వారు పంపించిన వడ్లను వలిచి తలంబ్రాలుగా తయారు చేయడం జరిగిందన్నారు. వారం రోజుల పాటు రోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం ఉంటుందని భక్తులందరు కూడా రామనామ జపం చేస్తూ గోటితో వడ్లను వలచే మహాయజ్ఞంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆవోపా అధ్యక్షుడు వెంకటసునీల్‌ కుమార్‌, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం

పెండ్లిమర్రి : రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్‌ రమ్యతారెడ్డి తెలిపారు. శనివారం నాగాయపల్లె గ్రామ పంచాయతీలోని నాగాయపల్లె, కారపురెడ్డిపల్లె, ఏరాసుపల్లె గ్రామాల్లో ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్‌ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించి మాట్లాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అమలు చేసి సంక్షేమ పథకాలు ప్రతి గడప చేరాలంటే జగనన్నను మరోసారి సీఎంను చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. వలంటీర్‌ వ్యవస్థ ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా లంచాలు లేకుండా ప్రతి గడపకు పథకాలు చేరాయన్నారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్‌ గుర్తుకు ఓటువేసి ఎంపీ అభ్యర్థి వైఎస్‌ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌ చైర్మన్‌



నాగాయపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న డాక్టర్‌ రమ్యతారెడ్డి

బాలయ్య, మండల కన్వీనర్‌ చంద్రారెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, ఆగ్రో కార్పొరేషన్‌ డైరెక్టర్‌ చావలి శివ, జేసీఎస్‌ కన్వీనర్‌ అమర్‌నాథ్‌రెడ్డి, సింగల్‌ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, సర్పంచ్‌ నాగమల్లేశ్‌, ఎంపీటీసీ ఈశ్వరయ్య, మాజీ ఎంపీటీసీ పెద్ద పుల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సహకరించండి

సింహాద్రిపురం : వచ్చే సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరగడానికి ప్రజలు సహకరించాలని ఎస్‌ఐ అనిల్‌కుమార్‌ ప్రజలకు తెలిపారు. శనివారం మండలంలోని గురిజాల గ్రామంలో మండల పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ హజీబాషా, కానిస్టేబుల్‌ చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌ ఉల్లంఘిస్తే కేసులు నమోదు

జమ్మలమడుగు : రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఎక్కడైనా ఎన్నికల కోడ్‌ ఉల్లంఘించినట్లు అయితే వారిపై కేసులను నమోదు చేయాలని రిటర్నింగ్‌ అధికారి శ్రీనివాస్‌ తెలిపారు. శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయ సభాభవనంలో డివిజన్‌ పరిధిలోని అసిస్టెంట్‌ రిటర్నింగ్‌, రూట్‌ ఆఫీసర్‌లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు సువిధ యాప్‌లో తమ కార్యాయాలను కోడ్‌ చేసి ప్రచారం చేసుకుంటున్నారు. ఎవరైనా అనుమతులు తీసుకోకుండా ప్రచారం చేస్తే అటువంటి వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. అధికారులు కోడ్‌ ఉల్లంఘనలపై సీరియస్‌గా తీసుకోవాలన్నారు. ప్రభుత్వాధికారులు ఎవరు కూడా ప్రచారాలలో పాల్గొన్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డీఎస్పీ



సమావేశంలో మాట్లాడుతున్న రిటర్నింగ్‌ అధికారి శ్రీనివాసులు

యశ్వంత్‌ మాట్లాడుతూ అధికారులు ఎటువంటి సమస్యలు ఉన్న తమదృష్టికి తీసుకువస్తే ఎన్నికల్లో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘాపెట్టి ఆ పోలింగ్‌ కేంద్రాలలో ప్రశాంతంగా ఓటింగ్‌ జరిగే విధంగా పనిచేద్దామని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్‌ కమిషనర్‌ ప్రమోద్‌కుమార్‌, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాడు.. ఆదరించండి



ప్రజలతో మాట్లాడుతున్న మున్సిపల్‌ చైర్మన్‌ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి

ఎర్రగుంట్ల : మండలంలోని హనుమనుగుత్తి గ్రామంలో శనివారం మున్సిపల్‌ చైర్మన్‌ ఎం. హర్షవర్ధన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించి అనంతరం మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయనను ఆదరించి వచ్చే ఎన్నికల్లో ఎంపీ వైఎస్‌ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్‌ ఎం.సుధీర్‌రెడ్డిలను రెండవసారి ఫ్యాన్‌ గుర్తుకు ఓటు వేసి గెలిపించి వైఎస్సార్‌సీపీని ఆశీర్వాదించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకంటే ప్రజలకు ఎక్కువ మేలు చేకూర్చి రాష్ట్రాన్ని వైఎస్‌ జగన్‌ అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

28 నుంచి సంప్రోక్షణ కార్యక్రమాలు

వేంపల్లె : గండిక్షేత్రంలోని పాపాఘ్ని నది పడమర దిక్కున వెలసిన శివాలయంలో ఈనెల 28 నుంచి సంప్రోక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు శ్రీ యోగిరామానందస్వామి చరణ సేవా ట్రస్టు నిర్వాహకులు సదాశివశర్మ, దండపాణిలు తెలిపారు. శనివారం శివాలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం ట్రస్టు సభ్యులు శ్రీహరిస్వామి మాట్లాడుతూ 28న గురువారం ఉదయం 7.30గంటలకు సంకల్పం, గణపతిపూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యం, రక్షాబంధనం, కళశస్థాపన, తదితర పూజాది కార్యక్రమాలతో ప్రారంభమవుతుందన్నారు. మధ్యాహ్నం 1 గంటలకు మహామంగళహారతి, తీర్థప్రసాదాల వినియోగం, సాయంత్రం 6 గంటలకు అవాహిత కలస పునరాధన, శివసహస్తనామ, ధూపదీపనైవేద్యం, మంగళహారతి తదితర పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 29న అమ్మవారి ఖడ్గమాల, చండిసప్తశతి పారాయణం, లలితసహస్తనామ కుంకుమార్చనలు, 30న అగ్నిప్రతిష్ఠ, మహాగణపతి హోమం, చండీహోమం, మహాపూర్ణాహుతి సంప్రోక్షణ, ధూపదీపనైవేద్యం, ఆశీర్వచనం ఉంటాయన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వినియోగ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. మూడురోజుల పాటు జరిగే సంప్రోక్షణ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సూచించారు. కార్యక్రమంలో సేవా ట్రస్టు కార్యదర్శి కిరణ్‌కుమార్‌, సహాయ కార్యదర్శి కావలి హరినాథ్‌, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంత ప్రేమ ఉందో మాకు తెలుసు

- జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రవికుమార్‌

పులివెందుల టౌన్‌ : ఆర్యవైశ్యులపై వైఎస్‌ కుటుంబీకులకు ఎంత ప్రేమ ఉందో మాకు తెలుసునని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రవికుమార్‌ అన్నారు. శనివారం జిల్లా ఆర్యవైశ్య సంఘం ట్రెజరర్‌ గంగాధర్‌, వాసవిక్లబ్‌ అధ్యక్షుడు మహేంద్ర, కార్యదర్శి దినేష్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీ నాయకులు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్‌ తూగుట్ల మధుసూదన్‌రెడ్డి ఆర్యవైశ్యులకు ఇంతవరకు ఏ పదవులు ఇవ్వలేదని అనడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ హయాంలో ఆర్యవైశ్యులకు ఏమి చేశారో చెప్పగలరా అన్నారు. మాట్లాడేటప్పుడు నిజనిజాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందన్నారు. పులివెందుల్లో వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో 2వ వార్డు కౌన్సిలర్‌గా లక్ష్మి గంగాదేవికి పదవి ఇవ్వడం నీకు కనిపించలేద అన్నారు. అదేవిధంగా మార్కెట్‌యార్డులో ఆర్యవైశ్యులకు పదవి ఇచ్చిన సంగతి నీకు తెలియదా? అన్నారు. అలాగే గండి ఆంజనేయస్వామి ఆలయంలో పులివెందుల ఆర్యవైశ్యులకు పదవులు ఇచ్చిన ఘనత వైఎస్‌ కుటుంబానికే దక్కిందన్నారు. కొన్ని సంవత్సరాలుగా ఏ ప్రభుత్వంలో కూడా ఇవ్వని వి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రవికుమార్‌

ధంగా వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఐటి విభాగంలో రాష్ట్ర చైర్మన్‌గా శ్రీనివాస్‌కు ఇచ్చారన్నారు. వైఎస్సార్సీపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా మిట్టా కరుణాకర్‌కు, గండి మాజీ చైర్మన్‌గా రాఘవయ్య చేసిన సంగతి నీకు తెలియదా అన్నారు. ఇవేవి తెలుసుకోకుండా మీకు ఏమి చేశారని మీడియా ముందు మాట్లాడటం సరికాద న్నారు. సెంటర్‌ బోలేవార్డులో జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్క వ్యాపారస్తుడు స్వాగతిస్తున్నారన్నారు. వాసవి ఫంక్షన్‌హాల్‌ ప్రహరీ గోడకు రూ.కోటి ఇవ్వ డం జరిగిందన్నారు. ఎక్కడాలేని విధంగా పులివెందులలో ఆర్యవైశ్య కాలనీ కట్టించి అక్కడ లక్ష్మీనరసింహస్వామి గుడిని నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు. వైఎస్‌ కుటుంబాన్ని ఆర్యవైశ్యులు మర్చిపోరన్నారు.

రూపుదిద్దుకుంటున్న ఆర్టీసీ బస్టాండు



పనులు జరుగుతున్న సింహాద్రిపురం ఆర్టీసీ బస్టాండు

సింహాద్రిపురం : మండల కేంద్రంలో ఎంపీ వైఎస్‌ అవినాష్‌రెడ్డి మండల అభివృద్ధిపై ప్రత్యేక చొరవ చూపడంతో ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు కల్పించడంతోపాటు ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీ బస్టాండును మంజూరు చేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పాడా నిధులతో నిర్మిస్తున్న ఆర్టీసీ బస్టాండు పనులు పూర్తిచేసుకుని తుదిమెరుగులు దిద్దుకుంటోంది. బస్టాండులో బస్సులు నిలిపేందుకు ఫ్లాట్‌ ఫారంతో పాటు నాలుగు షాపు కాంప్లెక్స్‌లు నిర్మించనున్నారు. దీంతో తమ కష్టాలు తీరనున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలాభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిన ఎంపీ వైఎస్‌ అవినాష్‌రెడ్డికి ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

జిల్లా మైనార్టీ వైస్‌ ప్రెసిడెంట్‌గా జిలాన్‌ బాషా



జిలాన్‌ బాషాకు నియామక పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : పట్టణానికి చెందిన షేక్‌ జిలాన్‌బాషాను వైఎస్సార్‌ సీపీ జిల్లా మైనార్టీ వైస్‌ ప్రెసిడెంట్‌గా నియమించినట్లు ఆ పార్టీ పార్లమెంట్‌ జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఉత్తర్వుల కాపీని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి జిలాన్‌బాషాకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా జిలాన్‌బాషా మాట్లాడుతూ తన పట్ల ఎంతో నమ్మకం ఉంచి జిల్లా పార్టీ పదవి కట్టబెట్టారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అలాగే ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌ రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబులకు శాలువ కప్పి పూలమాలలతో ఆయన సత్కరించారు.

కార్యక్రమంలో కమలాపురం వైఎస్సార్‌ సీపీ నాయకులు ఆర్‌వీఎస్‌ఆర్‌, మహ్మద్‌ సాదిక్‌, లక్ష్మీ నారాయణరెడ్డి, నారపురెడ్డి, షావలి, సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

వేంపల్లె : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని స్థానిక వైఎస్సార్‌ వివేకానంద ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్‌ యోగాంజనేయులు తెలిపారు. శనివారం మండలంలోని కుమ్మరాంపల్లిలో ఎన్‌ఎస్‌ఎస్‌ యూనిట్‌-2 ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. ఇందులో భాగంగా 6వ రోజు క్లీనింగ్‌, అంగన్‌వాడీ కార్యాలయంలో, ఎంపీపీ పాఠ శాల, సచివాలయం ఆవరణాల్లో చెట్లను నాటాలన్నారు. ఎన్‌ఎస్‌ఎస్‌ యూనిట్‌ ఆఫీసర్‌ డాక్టర్‌ మల్లీశ్వరమ్మ ప్రజలకు భవిష్యత్తులో మొక్కలు లేకపోవడం వల్ల ఎదురయ్యే సమస్యల గురించి అక్కడ ఉన్న ప్రజలకు వివరించారు. ఎన్‌ఎస్‌ఎస్‌ ఆఫీసర్‌ ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ దేశప్రగతి పర్యావరణం



మొక్కలను అందజేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్‌ ఆఫీసర్‌ ఓబుల్‌రెడ్డి, తదితరులు

మీద ఆధారపడి ఉందని అందరూ ఖచ్చితంగా మొక్కలను పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్‌ హెడ్‌ టీచర్‌ రెడ్డిమాలతి, మధులత, అంగన్‌వాడీ టీచర్‌, ఎన్‌ఎస్‌ఎస్‌ వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి



మాచునూరులో కవాతు నిర్వహిస్తున్న ఎస్‌ఐ, కేంద్ర బలగాలు



కలమల్ల పోలీస్‌స్టేషన్‌ పరిధిలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

పెండ్లిమర్రి : సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్‌ఐ సునీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన మాచునూరు, చౌటపల్లె, తుమ్మలూరు, గోపరాజుపల్లె గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వహించారు. గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలని మండల పరిధిలోని ఫ్యాక్షన్‌ గ్రామాలైన మాలెపాడు, చిన్నదండ్లూరు, ఇల్లూరు, మాలెపాడు గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీస్‌ కవాతు నిర్వహించినట్లు శనివారం కలమల్ల ఎస్‌ఐ సంజీవరెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్‌ ఆదేశాల మేరకు జమ్మలమడుగు డీఎస్పీ యశ్వంత్‌ సూచనల మేరకు గ్రామాలలోని అన్ని వీధులలో కవాతు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐలు, సిబ్బంది, హోంగార్డులు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల శిక్షణతో ఉపాధి అవకాశం

వైవీయూ: పుట్టగొడుగుల పెంపకం నేర్చుకోవడం ద్వారా స్వయం ఉపాధి లభిస్తుందని ఊటుకూరు కృషివిజ్ఞానకేంద్రం (కేవీకే) సస్యరక్షణ శాస్త్రవేత్త డా. వి. శిల్పకళ సూచించారు. కడప నగర పరిధిలోని ఊటుకూరు కేవీకేలో పుట్టగొడుగల పెంపకంపై రెండురోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టగొడుగులు చక్కటి పౌష్టాకాహారం అన్నారు. రానున్న రోజుల్లో ప్రజల్లో పుట్టగొడుగుల వినియోగం మరింత పెరుగుతుందన్నారు. పుట్టగొడుగుల పెంపకం కుటీరపరిశ్రమగా చేపట్టడం ద్వారా మంచి లాభాలను



పుట్టగొడుగులు తయారుచేసిన మహిళలతో కేవీకే శాస్త్రవేత్త శిల్పకళ

గడించవచ్చన్నారు. రైతులు శిక్షణ పొందేందుకు రావాలని సూచించారు. పాలపుట్టగొడుగులు, ముత్యపుచిప్ప పుట్టగొడుగల పెంపకంపై శిక్షణ ఇచ్చారు.

క్షణికావేశాలకు లోను కావద్దు

కొండాపురం : గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలకు క్షణికావేశాలకులోను కాకుండా ఉండాలని ప్రశాంతంగా జీవించాలని జమ్మలమడుగు జూనియర్‌ సివిల్‌ కోర్టు న్యాయమూర్తి ఎస్‌.బార్గవి తెలిపారు. శనివారం మండలంలోని చెన్నమనేనిపల్లెలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. చిన్న చిన్న సమస్యలకు గొడవలకు వెళ్లడం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతారన్నారు. చిన్నచిన్న కేసులను లోక ఆదాలత్‌ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. మూడు నెలలకు ఒక సారి లోక్‌ అదాలత్‌ ద్వారా కేసులు పరిష్కరించుకోవచ్చునన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలు



ప్రజలకు న్యాయ సేవలపై అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి భార్గవి

హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. న్యాయ సేవా సంస్థల ద్వారా ఉచితంగా సేవలు పొందవచ్చన్నారు. ఉప తహసీల్దార్‌ రాజేశ్వరి, ఎస్‌ఐ యోగేంద్ర గ్రామస్తులు పాల్గొన్నారు.

బాలికల చదువు ఇంటికి వెలుగునిస్తుంది

జమ్మలమడుగు రూరల్‌ : నేటి కాలంలో బాలబాలికల చదువు ఇంటికి వెలుగునిస్తుందని ఐసీడీఎస్‌ సీడీపీఓ రాజేశ్వరి తెలిపారు. శనివారం పట్టణంలోని ఐసీడీఎస్‌ కార్యాలయంలో మైలవరం మండలంలోని అంగన్‌వాడీ వర్కర్స్‌, హెల్పర్స్‌కు నిర్వహించిన బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాలల చట్టాలపై, మహిళా రక్షణకు సంబంధించిన హెల్ప్‌లైన్‌ నెంబర్లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆడపిల్లల జననాన్ని స్వాగతిస్తూ ఆడపిల్లలను గౌరవించేలా ప్రోత్సహించాలన్నారు. అలాగే అంగన్‌వాడీ వర్కర్లు కిషోర బాల బాలికల సమాచారం కలిగి ఉండాలన్నారు. కిషోర బాల బాలకలకు సెంటర్ల ద్వారా పౌష్టికాహారాన్ని అందించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్‌ జి. మహేష్‌, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీఓ రాజేశ్వరి



సీకేదిన్నెలో మాట్లాడుతున్న ఐసీడీఎస్‌ సీడీపీవో రమాదేవి

లింగనిర్ధారణ పరీక్షలు నేరం

చింతకొమ్మదిన్నె : లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని ఐసీడీఎస్‌ సీడీపీఓ రమాదేవి తెలిపారు. శనివారం స్థానిక సీకేదిన్నె ఐసీడీఎస్‌ ప్రాజెక్టు కార్యాలయంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నేరమన్నారు. వీటిని ప్రోత్సహించిన, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్న శిక్షార్హులు అవుతారన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం లీగల్‌ ఆఫీసర్‌ సునీత రాజు మాట్లాడుతూ పిల్లల రక్షణ కోసం ఉన్నటువంటి చట్టాల గురించి, 1098 హెల్ప్‌ లైన్‌ గురించి అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని సూపర్‌వైజర్‌ శ్రీదేవి, వెంకటలక్ష్మి, బాలల పరిరక్షణ విభాగం ఔట్‌ రీచ్‌ వర్కర్‌ ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.